## జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీ లో.. ఫ్రెషర్స్ డే వేడుకలు



**కర్నూలు డిసెంబర్06 ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ర్యాగింగ్ నిరోధంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ర్యాగింగ్ యొక్క దుష్ప్రభావాల గురించి, విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిషేధానికి సంబంధించిన శిక్షాపరమైన నిబంధనలు గురించి వివరించారు. ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తుల పై భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) లోని సంబంధిత సెక్షన్ల ప్రకారం వారికి జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడతాయని తెలిపారు. నేరం యొక్క తీవ్రతను బట్టి శిక్ష పరిమాణం మారుతుంది అని తెలియజేశారు. ముఖ్యంగా విద్యార్థులు ర్యాగింగులో పాల్గొన్న అందుకు ప్రోత్సహించిన వారికి శిక్ష విధించబడుతుందని, దీని వల్ల విద్యార్థులకు భవిష్యత్ లో సమస్యలు ఏర్పడుతాయని తెలిపారు. అలాగే విద్యార్థులందరికీ ప్రాథమిక హక్కులు స్వేచ్ఛ ల గురించి అవగాహన కలిగించారు. సమానత్వము, న్యాయము, మానవ గౌరవం,మానవ హక్కుల కోసం మరియు రక్షణ కోసం యువత నిలబడాలని కోరారు. విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ కు గురైతే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేస్తే వారికి తక్షణ న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీ సెక్రటరీ సుబ్బారెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ రాఘవరెడ్డి, ట్రస్టీ ఏకంభర రెడ్డి,డైరెక్టర్ వై.మురళిధర రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ నాగలక్ష్మి రెడ్డి, డెంటల్ డాక్టర్ పావని లెక్చరర్స్,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నకు కనీస.. మద్దతు ధర తప్పనిసరి

: ట్రేడర్లు ఎంఎస్పీకి తగ్గకుండా కొనుగోలు చేయాలి
: రైతులు నష్టపోకుండా అధికారుల పర్యవేక్షణ
కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి

**కర్నూలు, డిసెంబర్ 06, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కంటే తక్కువకు కొనుగోలు చేయరాదని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని ట్రేడర్లను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ట్రేడర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 2,400ను మొక్కజొన్న కనీస మద్దతు ధరగా నిర్ణయించిందని పేర్కొంటూ, రైతులు పండించిన మొక్కజొన్నను ఈ ధరకు తగ్గకుండా తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ట్రేడర్లకు సూచించారు. తూకాల్లో ఎలాంటి మోసాలు జరగకుండా యంత్రాలను నిరంతరం తనిఖీ చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల జరిగిన తనిఖీల్లో తూకాల యంత్రాలలో లోపాలు గుర్తించడంతో జరిమానాలు విధించిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. రవాణా చార్జీల పెరుగుదల కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ట్రేడర్లు సూచించగా, లారీ అసోసియేషన్ నిర్ణయించిన అధిక రవాణా ధరల అంశంపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎల్‌డిఎం రామచంద్ర రావు, ఉద్యాన శాఖ అధికారి రాజ కృష్ణా రెడ్డి, మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యసంపద వల్ల మత్స్యకారులకు.. జీవన ప్రమాణాలు

- గోకరాజుకుంట వద్ద శ్రీశైలంజలాశయంలో 23.85లక్షల చేపపిల్లలు విడుదల
- నంద్యాల జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ హీరా నాయక్

**నెహ్రూనగర్ (పగిడ్యాల), డిశంబరు 6,ప్రభాతవార్త** మత్స్యసంపద వల్ల మత్స్యకారులకు జీవన ప్రమాణాలు పెంపొందుతాయనీ నంద్యాల జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ హరీనాయక్ అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నెహ్రూనగర్ సమీపంలోని గోకరాజు కుంటవద్ద శ్రీశైలం జలాశయంలో షీడ్ స్టాండింగ్ కమిటీ సభ్యుల సమక్షంలో కట్ల, రాహు, మృగాల రకాలుగల 23.85లక్షల చేపపిల్లను శనివారం జెడి ప్రజాప్రతినిధుల చేతులమీద విడుదల చేయించారు. నంద్యాల జిల్లా మత్స్యక్షేంత్రం నుండి. 3.85 లక్షలు, కర్నూలు జిల్లా గాజులదిన్నె మత్స్యక్షేంద్రం నుండి 20లక్షలు, మొత్తం 23.85ల చేపపిల్లలు శ్రీశైలం జలాశయంలో విడుదల చేశారు. ఈ సందర్బంగా నంద్యాల జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ హీరా నాయక్ మాట్లాడుతూ మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంపొందించడంతో పాటు ఎంతో మందికి ఉపాధిఅవకాశాలు అందుతాయనీ, ప్రభుత్వం మత్స్యసంపదను పెంచడంతోపాటు మత్స్యకారుల సంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందనీ వాటిని ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలన్నారు. జలాశయంలో మత్స్యకారులు చేపలవేటాడుతూ ప్రమాదవశాత్తు మృత్యువాతకు గురయితే బాధిత కుటుంబానికి ఆర్థికంగా చేయూత అందించేందుకు మత్స్యశాఖ లైసెన్స్ కలిగిన మత్స్యకారులకు రూ. 5లక్షలు, అదేవిధంగా లేబర్ కమీషన్ ధరఖాస్తు ేసుకుంటే రూ. 5లక్షలు మొత్తం రూ.10లక్షలు జీమా సౌకర్యం అభిస్తుందన్నారు. కావున చేపలవేటాడుతున్న మత్స్యకారులకు లైసెన్స్ తప్పనిసరిగా కలిగివుండాలనీ నంద్యాల జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ హీరా నాయక్, కర్నూలు మత్స్యశాఖ డిప్యూటీడైరెక్టర్, పర్యవేక్షకులు డాక్టర్



రంగనాథ్‌బాబు, కర్నూలు మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సంధ్యారాణి, మత్స్యశాఖ స్టాంక్ పాయింట్ అధికారి ,మత్స్యసంపద అభివృద్ధి అధికారి భరత్‌లాల్ నాయక్, నంద్యాల మత్స్యక్షేంత్రం మత్స్యఅభివృద్ధి అధికారి పాపన్న, గాజుల దిన్నె అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ డి.నాగరాజు, మత్స్యసహాయకులు లోకేష్, చంద్రమోహన్, ఉదయకుమార్, రవికుమార్, ఝాన్సి, చంద్రకళ బాయి, ఎంపిఈఓలు నరే ంద్ర, విజయకుమార్, గ్రామ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, మండల రెవెన్యూఇన్‌స్పెక్టర్ రంగారెడ్డి, విఆర్వో హేమలత, పిఎస్ వీరన్న యాదవ్, జనసేన నియోజకవర్గం కన్వీనర్ నల్లమల రవికుమార్, మండల బిజెపి నాయకులు అశ్వనీకుమార్ మత్స్యకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## స్క్రబ్ టైఫస్.. అంటువ్యాధి కాదు

ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు ; జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు, డిసెంబర్ 06, ప్రభాతవార్త :** స్క్రబ్ టైఫస్ వ్యాధి మనిషి నుండి మనిషికి వ్యాపించదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లో వైద్య బృందంతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వ్యాధి ప్రస్తుత పరిస్థితిపై వివరాలు పరిశీలించారు. వైద్యాధికారులు సమీక్షలో వివరించిన ప్రకారం, నవంబర్ నెల నుంచి ఈ రోజు వరకు జిల్లాలో మొత్తం 44 పాజిటివ్ కేసులు నమోదు కాగా, అందరికీ తగిన చికిత్స అందించబడింది. వీరిలో 39 మంది డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం 5 మంది రోగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ తీవ్ర వ్యాధి కాదని, తక్షణ చికిత్సతో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఒరియెంటియా సుట్సుగముషి అనే బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి వస్తుందని, మైట్ అనే కీటకం కాటు వల్లనే వ్యాప్తి జరుగుతుందని వివరించారు. కాటు కనిపించిన వెంటనే సమీప పీహెచ్సీలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అధిక జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, దద్దుర్లు, కాటు దగ్గర నల్లరంగు పట్టు (ఎస్కార్) వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా హెల్త్ సెంటర్లను సంప్రదించాలని సూచించారు. జిజిహెచ్ కర్నూలులో స్క్రబ్ టైఫస్ నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ధృవీకరణ తర్వాత తగిన చికిత్స అందిస్తారని తెలిపారు. వ్యవసాయ పనులు చేసే రైతులు అధికంగా జాగ్రత్తలు తీసుకోవాలని, పొలాల్లో పనిచేసేటప్పుడు పూర్తి చేతులు కప్పే దుస్తులు, రబ్బరు బూట్లు, ప్యాంట్లు ధరించడం వంటి రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సమీక్షలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డా. ఉమాదేవి తదితర వైద్య బృంద సభ్యులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు.. మరువలేనివి



- వైఎస్సార్సీపీ యువ నేత జయ మనోజ్‌రెడ్డి

**ఆదోనిటౌన్, డిసెంబరు06, ప్రభాతవార్త;** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని వైఎస్సార్సీపీ యువ నేత జయ మనోజ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు దేవా, శ్రీలక్ష్మి, తాయన్న పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఆదోని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత ప్రామాణికంగా కొలిచే రాజ్యాంగ రూపకర్త మానవ ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త, ఆర్థిక నిపుణుడు, న్యాయ కోవిదుడు, ప్రపంచ జ్ఞాని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని తెలిపారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్ర కొంకన ప్రాంతంలో రత్నగిరి జిల్ల అంభవాడా గ్రామంలో భీమాభాయి, రాంజీసక్పాల్ అనే దంపతులకు 14వ సంతానంగా జన్మించాడన్నారు. చిన్నతనంలోనే అంటరానితనాన్ని చూసి పాఠశాలలో చదువుకుంటున్నప్పుడు కుల వివక్షత, అంటరానితనాన్ని ఎదుర్కొని ఆధిపత్య విద్యార్థులు బెంచుల మీద కూర్చొంటే అంబేడ్కర్ కటిక నేలపై కూర్చొని చదువుకుని ఉన్నతంగా రాణించాడన్నారు. భారత రాజ్యాంగం రూపకర్తగా మారాడన్నారు. దళితులకు సమాన హక్కులు, ఎన్నో చట్టాలను తీసుకొచ్చాడన్నారు.దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. నేడు కూటమి ప్రభుత్వం తూతూ మంత్రంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను మోసం చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చలపతి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఉప్పర నారాయణ, ప్రధాన కార్యదర్శి తాయన్న, సెక్రటరీ బాబా, చిన్న ఈరప్ప, ఇర్ఫాన్‌బాషా, సునాల్ ఖాదర్, కౌన్సిలర్ అశోక్, తారానాథ్, రామన్న, ప్రధాన కార్యదరి ్శ గంగాధర్, రామకృష్ణ, ఏసోబే, పరిగెళ్ల నారాయణ, రామకృష్ణ, కోదండ, దినేష్, లోకేష్, సందీప్, చిన్న ఈరన్న, రైలే ్వ ఈరన్న, శ్రీధర్, మాలిక్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## త్రిసాయుధ దళాల సేవలు.. ప్రశంసనీయం



**నంద్యాల, డిశంబరు 6ప్రభాతవార్తప్రతినిధి :** త్రిసాయుద దళాల పతిక దినోత్సవాన్ని పురస్కరించకుని శనివారము జిల్లా కలెక్టరు తన వంతు విరాళంగా అందిస్తున్న త్రిసాధ దళాల సేవలు ప్రసంశనీయమని చెప్పారు. శనివారము కలెక్టరేట్ కార్యాంలో త్రిసాధ ధళాల సేవ కార్యక్రమాలను కలెక్టరు ప్రారంబించి తన వంతుగ విరాళాన్ని హుండా వేశారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ దేశ రక్షణలో త్రిసాదు దళాల త్యాగాలు సేవలు సమానతరమా లేనివి అని వార కృషి దేశప్రజల కు ఎల్లపుడు గర్వకారమని పేర్కొన్నారు. మాజీ సైనికుల సేవలు దేశ భద్రాత వ్యవస్థలో అత్యంత కీలకమని ప్రత్యేంగా అబినందించారు. త్రిసాయుద దళాల సంక్షేమార్థము ఏర్పాటు చేసిన ప్రత్యేక నిది కి విరాళాలు అందిస్తున్న ప్రజలందనికి కృతజ్ఞతలు తెలిపారు. సేవా భావంతో ముందుకు వస్తున్న ప్రజల సహాకారము ప్రశంసనీయని చెప్పారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యు అదికారి రాంనాయక్ జిల్లాసంక్షేమ అదికారి యస్‌రత్నరూత్, సూపడెంట్, మహేంద్రమ్మ సబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం, సమానత్వం, కోసం పాటుపడిన వ్యక్తి అంబేద్కర్

**కర్నూలు అర్బన్ డిసెంబర్ 6 ప్రభాతవార్తా** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ నందు అంబేద్కర్ విగ్రహానికి టెంకాయ కొట్టి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు కర్నూల్ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే ఎస్.వి. మోహన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ"సామాజిక న్యాయం, సమానత్వం, పౌర హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషి అపారమైనది. ఆయన చూపిన మార్గమే మా ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికి మార్గదర్శకం. ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం అంబేద్కర్ ఆశయాలకు నిజమైన నివాళి" అని అన్నారు. సామాజిక సమానత్వం, విద్య–వైద్య హక్కుల రక్షణ, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని వారు తెలిపారు."అంబేద్కర్ కల కనే సమానత్వం సమాజ నిర్మాణం మా పార్టీ లక్ష్యం. ఆయన చూపిన దారిలోనే మేము ముందుకు సాగుతాం" అని ఎస్.వి. మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రేలంపాడు వెంకటేశ్వర్లు, కర్నూల్ నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు కమతం పరుశురామ్, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రకంటి కిషన్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రైల్వే ప్రసాద్, ఆర్.టి.ఐ నగర అధ్యక్షులు గద్ద రాజశేఖర్, నవీన్, ప్రభుదా, చందు, లాయర్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, చెన్న, నాగరాజు, సత్యరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు పాల్గొన్నారు



## రైతుల పౌరుషానికి ప్రతీకలు వృషభ రాజుల పోటీలు

**నంద్యాల, డిశంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి** మన దేశము వ్యవసాయ దేశము కాలానుగుణంగా యంత్రాలు వచ్చాయి కాని నాడు వృషబాలతోనే వ్యవసాము చేయమడుతో పటు రైతుల పౌరుషము చూపించడానికి వృషభరాజుల పోటీలు నిర్వహించే వారు నాటి నేటికి వరకు అ పోటీలు అలాగే కోనసాగుతూ రైతుల పౌరుషానికిఈ పోటీలు నిలువుగద్దంగా నిలుస్తున్నా యనిరాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు,మౌళిక వసతుల శాఖమంత్రి బిసి.జనార్ధనరెడ్డి అన్నారు. బనగానపల్లె నియోజక వర్గంలోని అల్వకొండ క్రాస్ రోడ్డు వద్దగత మూడురోజులుగా కాశినాయన అరాదాన ఉత్సావాలు



నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా ఉత్సవాలకుజిల్లా నలుమూల నుండే కాకుండా కర్నూలు, అనంతపురము కడప ఒంగోలు, తూర్ప గోదవరి, పశ్చిమ గోదావిర జిల్లా నుండి కూడాభక్తులు హాజరు అయ్యారు. ఉత్సవాల అనంతరము శనివారము నుండి వృషభరాజుల పోటీలు నిర్వహించారు,ఈ పోటీలను రాష్ట్ర రోడ్డు భవనలు, పెట్టు బడులు, మౌళికవసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి లాంచనంగా ప్రారంబించారు. అనంతకంటే మందుగా మంత్రి అశ్రమానికి చేరుకోగనే అక్కడున్న తెలుగు దేశ పార్టి కార్యకర్తలు బారీ గజమాలతో,మేళ తాళాలతో ఘనంగా అహ్వానించారువ అనంతరము మంత్రి అశ్రమంలో ఉన్న కాశినాయక అలయంలోకి వెల్లి పూజలు నిర్వహించారు. అక్కడ వేద పండితులు అయనకు పూర్ణకుంబాబిషేకముతో అలయ ములోకి అహ్వానించారు.అటు తర్వాత మంత్రి వృషభరాజుల పోటీలను లాంచనంగా ప్రారంబించారు. ఈసందర్భము అయన మాట్లాడుతూ పూర్వము నుండి ఈ పోటీలు రైతన్నల పౌరుషానికి ప్రతీకలుగా నిలిచాయని చెప్పారు. కాలానుగుణంగా వ్యవసాయానికి యంత్రాలు ఉపయోగించిన కూడా ఉత్సవాల్లో వృషభరాజులపోటీలకు కాలం చెల్లలేదన్నారు. ముఖ్యంగా మన రాష్ట్రంలోని ఒంగోలు జాతి వృషభరాజులకు అదిక ప్రాదాన్యత ఉందని చెప్పారు.మన ఒంగోలు జాతి వృషభరాజులు ఎక్కడ పోటీలు పెట్టిన మనవే అక్కడ అకర్షణగా నిలుస్తున్నాయని చెప్పారు.ఈకార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ హనుమంతునాయక్ బారీ భద్రతా ఏర్పాటు చేశారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న.. వైసీపీ నాయకులు

**మంత్రాలయం, డిసెంబరు06, ప్రభాతవార్త;** మండంలోని దొడ్డిబెళగల్ గ్రామం నుంచి వైసీపీ పార్టీ కార్యకర్తలు టీడీపీ పార్టీలోకి శనివారం చేరారు. పార్టీలోకి చేరిన వారిలో డీలర్ సాతర్ల ఉరుకుందప్ప, ఎంపీటీసీ వీరేష్, ఎస్.బుడ్డరామయ్య, ఎస్.నాగేంద్రప్ప, బండిమీద వీరేష్, శ్రీనివాసులు, ఎస్.వీరన్న, సుంకన్నగారి మహానంది, భీమయ్య, ఎస్.రాముడు, జయరాం, కురువ నాగరాజు, చిన్నవీరేష్, జి.అయ్యప్ప, నాగార్జున, బసవ, వినోద్, పరమేష్, కోటేశ్వరరావు, లక్ష్మన్న, రాముడు, వీరేష్, రోగప్ప, భీమతో పాటు దాదాపు 40 కుటుంబాలు చేరాయి. పార్టీలోకి చేరిన వారికి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ పల్లిపాడు రామిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ నర్సిరెడ్డి, సొసైటీ చైర్మన్ నాడిగైన అయ్యన్న, మాజీ మండల కన్వీనర్ జ్ఞానేష్ తదితరులు పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసి



సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ టీడీపీ పార్టీ సిద్ధాంతాలు, సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వం మెచ్చి పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు.

## తల్లి ప్రేముకు.. దూరం చేసిన మృత్యువు

: మహిళ మృతి భర్త మామలకు గాయాలు



**ఆదోని క్రైమ్ డిసెంబరు 06 ప్రధాతవార్త :** ఆదోని మండల పరిధిలోని కపిటి గ్రామ సమీపంలో ట్రాక్టర్ ద్విచక వాహనం ఢీకొని మహిళా కూలి. మృతి చెంది తల్లి ప్రేమకు మృత్యువు దూరం చేసిన సంఘటన శనివారం చోటు చేసుకొంది. ఇస్వీ ఎస్.ఐ మహేష్ కుమార్ తెలిదిన వివరాలు ఇలా ఎన్నాయి. పెద్దకడుబూరు మండలం తారాపురం గ్రామానికి చెందిన మహిళ సరస్వతీ ఆదోనిలో ఉన్న పత్తి ఫ్యాక్టరీలో పనిచేసి సాయంత్రం తిరిగి తమ స్వగ్రామానికి చేరుకునేది. ఇందులోభాగంగా తండ్రి ఉరుకుండప్ప, గిరిస్వామి భార్య సరస్వతీ(26)తో కలిసి స్వాధక వాహనంపై బయల్దేదుతుండగా ట్రాక్టర్ ద్విచక వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్య సరస్వతి అక్కడికక్కడే మృతి చెందింది. భర్త మామలకు గాయాలు తగలారు. ఈ సంఘటనను తెలుసుకొన్న స్థానికులు ప్రమాదంలో గాయపడిన వారిని ప్రభుత్వ అనుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఇస్వీ ఎస్.ఐ తెలిపారు

# జైభీం ఎమ్మార్పీఎస్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**: అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి**



**మంత్రాలయం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గ జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలం లోని వగరూరు, వి.తిమ్మాపురం, మంత్రాలయం పట్టణాల్లో వెలిసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కంజానయ్య మాదిగ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత ప్రామాణికంగా కొలిచే రాజ్యాంగ రూపకర్త మానవ ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త, ఆర్థిక నిపుణుడు, న్యాయ కోవిదుడు, ప్రపంచ జ్ఞాని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని తెలిపారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్ర కొంకన ప్రాంతంలో రత్నగిరి జిల్ల అంభవాడా గ్రామంలో భీమాభాయి, రాంజీసక్పాల్ అనే దంపతులకు 14వ సంతానంగా జన్మించాడన్నారు. చిన్నతనంలోనే అంటరానితనాన్ని చూసి పాఠశాల లో చదువుకుంటున్నప్పుడు కుల వివక్షత, అంట రానితనాన్ని ఎదుర్కొని ఆధిపత్య విద్యార్థులు బెంచుల మీద కూర్చొంటే అంబేద్కర్ కటిక నేలపై కూర్చొని చదువుకుని ఉన్నతంగా రాణించాడన్నారు. భారత రాజ్యాంగం రూపకర్తగా మారాడన్నారు. దళితులకు సమాన హక్కులు, ఎన్నో చట్టాలను తీసుకొచ్చాడన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు. జైభీం ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్ల కార్యదర్శి మాదిగ రత్నం, ఆదోని డివిజన్ ఉపాధ్యక్షుడు సంగటి యోహాను ఆఇగ, మంత్రాలయం నియోజకవర్గ నాయకులు దేవరపాటి అనిల్‌కుమార్, మారెన్న, నాగేంద్ర, మండలాధ్యక్షులు గాడిమోడీ నరసింహులు, జైభీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల కార్యదర్శి గర్జి ప్రకాష్, స్టూడెంట్ ఆర్గనైజర్ మద్రి రాజు, అడివి రాజు, ఎరుకుల సంఘం నాయకుడు వీరేష్, జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు చిక్కం లాజరు, చిక్కం భూపతి, ప్రసాద్, మనోహర్, ఏసు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో దళిత సంఘాల ఆధ్వర్యంలో..





**వెల్దుర్తి,డిసెంబర్6,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి పాతబస్టాండ్‌లో దళిత సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 69 వర్ధంతి కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాయ కంటి గిడ్డయ్య, బజారు, జె.బజారు, నాయకులతో కలిసి పాతబస్టాండ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ అన్నారు.సమాజంలో పేద,అణగారిన వర్గాలకు గౌరవం దక్కేలా చేయడంలో రాజ్యాంగం పాత్ర అమోఘ మన్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాయకంటి గిడ్డయ్య, ఎం.బజారు, జె.బజారు, మాజీ జడ్పీటిసి ఐజయ్య, ఎంఐఎఫ్ జిల్లా నాయకులు రెడ్డిపోగు ప్రకాష్,నాయకులు బ్రహ్మం, జగన్, కావూరి రాముడు, మోష, దాసు, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, యేసు, విజేయుడు పాల్గొన్నారు.

**: వివక్షలేని సమ సమాజస్థాపనకు పాటుపడిన యోధుడు డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్....**

వివిక్షలేని సమ సమాజస్థాపనకు పాటుపడిన యోధుడు డా.బి.ఆర్. అంబేద్కర్ అని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి అన్నారు. వారు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాతబస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. తెదేపా నాయకులు మంగంపల్లి శ్రీనివాసులు,తెలుగు జనార్ధన్, యూనిట్ ఇంచార్జ్ రాంబాబు,ఎస్ఎంసి ఛైర్మెన్ బాబురావు, నరేష్ పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



**మహానంది, డిసెంబరు 6, ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని డిప్యూటీ ఎంపీడీవో సంజీవకుమార్ తెలిపారు. మహానంది మండల తమడపల్లె గ్రామ సచివాలయాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. సిబ్బంది హాజరుపట్టిని పరిశీలించి ప్రభుత్వ సర్వేలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ సుమాంజలి పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తిని అందిపుచ్చుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది



**కర్నూలు విద్య, డిసెంబరు 6, ప్రభాతవార్త:** నవభారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని అందిపుచ్చుకొని ముందకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరావు పిలుపునిచ్చారు. అంబేద కర్ వర్ధంతిని పురస్కరించుకొని పాత లైబ్రరి భవనం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వీసీ మాట్లాడుతూ అంబేద్కర్ విద్యావేత్తగా పరిపాలన సంస్కర్తగా ఆయన చేసిన ప్రతిపాదనలు ఆధునిక భారతానికి మారగదర్శ కాలుగా నిలిచాయన్నారు. మనదేశంలో కార్మిక సంస్కరణలకు మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో ఆయన ఎంతో కృషిచేశారన్నారు.అంబేద్కర్ దళిత బహుజనుల విమోచనకు తపించిన దార్శనికుడు మాత్రమే కాదని బహుముఖ ప్రజ్ఞాశాలి అని వర్సిటి రిజిస్ట్రార్ డా.విజయకుమార్ కొనియాడారు. వర్సిటి ఐక్యూఏసీ సమన్వకర్త ఆచారయ ఆర్ భరత్‌కుమార్, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ డా.ఎస్ వెంకటేశ్వర్లుతో పాటు వివిధవిభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు కృషిచేద్దాం



**బండిఆత్మకూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ప్రపంచ మేధావి డా.బిఆర్ అంబేద కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరం కృషిచేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకటసుబ్బన్న అన్నారు. ఈమేరకు ఆయన ఆధ్వర్యంలో బండిఆత్మకూరు గ్రామంలో డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత సాధికారత పేద, బడుగు బలహీనవర్గాల కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు. స్వేచ్ఛా సమానత్వం కోసం పరితపించారన్నారు. నవ భారత నిర్మాణానికి బాటలు వేసి డా.బిఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఎమ్మార్పీఎస్ నాయకులు దశరథుడు, పాలుట్ల సురేష్, పెద్ద వెంకటయ్య, రామదాసు, గోపాల్, బోడెన్న పాల్గొన్నారు.

## విప్లవాత్మక వీరుడు అంబేద్కర్



**అవుకు రూరల్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** విప్లవాత్మక వీరుడు డాక్టర బిఆర్ అంబేద్కర్ అని సిపిఐ పార్టీ మండల అధ్యక్షులు నాగాంజనేయులు శనివారం అన్నారు. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బిఆర్ అంబేద్కర్ ప్రజల మదిలో ఎల్లవేళల ఉన్నాడని ఆయన శారీరకంగా మనదగ్గర లేకపోయినా ఆయన ఆశలు,ఆశయాలు ప్రజల మదిలో ఇప్పటికి ఉన్నా యన్నారు. కార్య క్రమంలో బనగానపల్లె నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు గోపాజి సత్యమన్న, కోడూరు వెంకటేశ్వర్లు, జిలుగు వెంకటకృష్ణ సిపిఐ సహాయ కార్యదర్శి అందే రమేష్, వెంకటరమణ, మధు, సోను, చైతన్యశెట్టి, కంబగిరి, చంద్రనాయక్, రమణ నాయక్, పాల్గొన్నారు.

## సాఫీగా మండల సర్వసభ్య సమావేశం



**రుద్రవరం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశభవనంలో శనివారం సర్వసభ్య సమా వేశం. ఎంపీపీ మబ్బు బాలస్వామి అధ్యక్షతన జరిగిన సర్వసభ్యసమావేశానికి అయా శాఖ లకు చెందిన పలువురు అధి కారులు,ప్రజాప్రతి నిధులు హాజరయ్యారు. ఎంపీడీవో భాగ్యలక్ష్మి సమావేశాన్ని ప్రారంభించారు. అయా శాఖలకు చెందిన పలువురు అధికారులు వారి వారి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఎంపీడీవో మాట్లా డుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటిపై మధ్యాహ్నభోజనంపై గ్రామాల అభివృద్ధిపై అధికారులు ప్రజలకు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టిసారిం చాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్, ఏవో సుబ్రమణ్యం, పిఆర్ ఏఈ కమాల్ సాహెబ్, ఈవోపిఆర్డీ ప్రసాద్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ సుబ్రమణ్యం, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, ఇంచార్జ్ ఏడి మనోరంజన్ ప్రతాప్, వ్యవసాయ అధికారి సుమతి, ఆలమూరు పశువైద్యాధికారి నాగప్రసన్న, అయాశాఖలకు చెందిన పలువురు అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కావాలి



**పత్తికొండ,డిసెంబరు 6,ప్రభాతవార్త:** బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కావాలని పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు లలిత, ఆస్పరి ప్రాజెక్టు అధికారి మద్దమ్మ తెలిపారు. శనివారం చిల్డ్రన్స్ మ్యారేజ్ క్యాంపెయిన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బాల్య వివాహాల రహిత సమాజం పట్ల భాధ్యత ఉందని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చైతన్యం తీసుకొచ్చే భాధ్యతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సూపర్‌వైజర్లు అంబికా పాల్గొన్నారు.

## నంద్యాలలో వ్యాపారులపై చందాల దందా



**నంద్యాల, డిసెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం వ్యాపారులను ప్రోత్సహిస్తుంటే నంద్యాలలో మాత్రం కొందరు ఎ గ్రజెండా నాయకులు చందాల పేరుతో వ్యాపారులను వేధించడం తీవ్ర అందోళనకరం. ప్రైవేట్ స్థలాలపై దౌర్జన్యం, మహిళలపై అనుచిత వ్యాఖ్యాలు, ఆర్య వైశ్య ప్రముఖులపై వరుసదాడులు కానసాగిస్తున్నారన్న ఆర్యవైశ్య పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టాక్స్ చెలి౦చే వ్యారులకే రక్షణ లేకపోతే ఎలా? అని ప్రశ్నిస్తున్న ఆర్యవైశ్యులు. బిల్డర్ అండ్ ఆర్యవైశ్య ప్రముఖుడు పబ్బతి వేణుగోపాల్‌కు జిల్లా ఆర్యవైశ్యులు భారీ మద్దతు తెలిపారు. గత ఎన్నికల్లో కూటమి గెలుపుకోసం కీలకంగా శ్రమించిన పబ్బతి వేణుగోపాల్‌కు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఆత్మకూరు ఆర్యవైశ్య నాయకులు డిమాండ్ చేశారు. చందాల పేరిట దందాలు చేస్తు వ్యాపా రులపై దాడులు అపి వారిని వెంటనే కట్టడి చేయాలని ప్రభుత్వ పెద్దలను ఆర్యవైశ్య నాయకులు కోరారు. ఆర్య వైశ్యుల ఓట్లు, ట్యాక్స్‌లు మాత్రమే కావాలా? రక్షణ ఇవ్వడం ప్రభుత్వ కర్తవ్యం కాదా? అని ఆర్యవైశ్య ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని వ్యాపారస్థులకు రక్షణ కల్పించి దందా గ్యాంగ్‌పై ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు కోరారు.

## బిఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం



**చాగలమర్రి, డిసెంబరు 6, ప్రభాతవార్త:** డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరం కొనసాగిస్తామని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు కమటం నాగేష్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో అడ్డవాగు సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో కూడ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పలు గ్రామాల్లో దళిత వాడల్లో, స్మశానాలు కనీస సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పించాలని నాగేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు నాయకులు దేవదాసు, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు



**కొలిమిగుండ్ల, డిసెంబరు 6, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రం నుండి శనివారం సాయంత్రం 40 మంది అయ్యప్ప భక్తులు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. అయ ్యప్ప మాలధరించి భక్తిశ్రద్ధలతో 41 రోజులు పూజలు నిర్వహించుకొని శబరిమల అయ్యప్పను దర్శించడానికి ప్రైవేట్ ట్రావెల్ బస్సులో అయ్యప్ప భక్తులు బయలుదేరినట్లు భక్తులు పేర్కొన్నారు. బయలుదేరినవారు జయచంద్రనాయక్, లైన్‌మెన్ వెంకటేష్, జడలమ్మగారి నరసింహుడు, హోంగార్డు మధు, కదిరి కృష్ణ ప్రసాద్‌రెడ్డి వీరితో పాటు 40 మంది అయ్యప్ప భక్తులు బయలుదేరి వెళ్లారు.

## భావి భారత భవిష్యత్తు తరగతి గదిలో తీర్చిదిద్దబడుతుంది

**ఆళ్లగడ్డ, డిసెంబరు 6, ప్రభాతవార్త:**

భావి భారతపౌరులుగా ఎదగడానికి పాఠశాల ప్రధానసాధనంగా ఉపయోగపడుతుందని భావి భారత భవిష్యత్తు తరగతి గదిలో తీర్చిదిద్దబడుతుందని ఆళ్లగడ్డ తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి అన్నారు. వైపీపీఎం గవర్నమెంట్ హైస్కూల్‌లో ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయులు పి వీర రాఘవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహశీల్దార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదం డ్రులతో విద్యార్థుల భవిష్యత్తు గురించి చర్చించడం విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. హెచ్ఎం వీర రాఘవయ్య మాట్లాడుతూ పిల్లల మానసిక వికాసానికి చదువుతో పాటు ఆటలు కూడ అవసరమన్నారు. విద్యార్థులను అన్నిరంగాలుగా తీర్చిదిద్దడానికి తమవంతు కృషిచేస్తున్నామని, విద్యార్థుల తల్లిదండ్రులతో తమ భాగస్వామ్యం ఎంతైనా అవసరమన్నారు. అనంతరం వైపీపీఎం పాఠశాల నుండి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అందకు సహకరించిన పీడీ రాణెమ్మలను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చివరగా పాఠశాలలో పనిచేస్తున్న అయాలకు హెచ్ఎం వీర రాఘవయ్య అందించిన చీరలనె తహశీల్దార్ చేతులమీదుగా పంపిణి చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదం డ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**పాములపాడు, డిసెంబరు 6, ప్రభాతవార్త:**



పాములపాడు మండల కేంద్రంలో డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేద కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. కార్య క్రమంలో బీసీ సంఘం నాయకులు డా.నాగన్న, హరి ప్రసాద్, గట్టు శివశంకర్ గౌడ్, బత్తుల సంజీవరాయుడు, వైసీపీ నాయకులు శివలింగం, మాలమహానాడు నాయకులు అంకన్న, నాగరాజు, ఆబ్రహం, బిజెపి నాయకులు చల్లా దామోదర్‌రెడ్డి, మురళీమోహన్, సిపిఎం నాయకులు స్వామన్న, వివిధ సంఘాల నాయకులు అంబేద్కర్‌కు నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ అంబేద కర్ ప్రపంచానికే స్ఫూర్తి దాయకమైన రాజ్యాంగాన్ని రచించారని ఆయన అనాడే సుదీర్ఘ విజన్ కలిగి రాజ్యాంగాన్ని రచించార న్నారు. అందరికి న్యాయం జరిగేలా రాజ్యాంగం రచించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## ఘనంగా డా.బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి



**బనగానపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:** పట్టణంలోని అవుకు మెట్ట వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. మాలమహానాడు సంఘాల జేఏసి రాష్ట్ర కార ్యదర్శి దస్తగిరి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ అంటరానితనం కుల నిర్మూలనకు ఎంతోగానో కృషిచేశారని, భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖమంత్రిగా పనిచేశారని, భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా సేవలు అందించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు, రాయలసీమ అధ్యక్షులు మద్దిలేటి, జిల్లా కార్యదర్శి కె శివుడు, మాలమహానాడు మండల అధ్యక్షులు కొండపేట నరసింహులు, పాల్గొన్నారు.

## సి.ఎం. చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు



**పత్తికొండ,డిసెంబరు 6,ప్రభాతవార్త:** ఈ నెల 3వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కారించుకొని దివ్యాంగులకు ఏడు వరాలు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తు పత్తికొండలో దివ్యాంగులు సి.ఎం.నారాచంద్రబాబునాయుడు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. శనివారం పత్తికొండ మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దివ్యాంగుల పింఛన్లను రూ.3 వేల నుండి 6 వేల వరకు పెంచి దివ్యాంగుల అభ్యున్నతికి తోడ్పాటు ఇవ్వడం జరిగిందని, అలాగే ఇప్పుడు ఏడు వరాలు ప్రకటించి దివ్యాంగులలో మనోధైర్యాన్ని నింపి దివ్యాంగుల పక్షపాతి అని నిరూపించుకున్న ఏకైక ముఖ్యమంత్రి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలికల హైస్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ వడ్డే రామాంజనేయులు, సిద్దార్థ వికలాంగుల మండల సమాఖ్య సభ్యులు ఉరుకుందమ్మ, సోమన్న, రంగస్వామి, శేషయ్య, కృష్ణయ్య, నారాయణ, పాపన్న, జిల్లా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మాచాపురం మద్దిలేటి, సూరి, టిడిపి విభిన్న ప్రతిభావంతుల విభాగం జిల్లా అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు కృషిచేద్దాం



**కొత్తపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేద్దామని అంబేద్కర్ యూత్ ప్రసిడెంట్ జి మల్లయ్య అన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారన్నారు. ఆత్మగౌరవాన్ని అంకితభావతంతో మనమందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలు గన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు.ఏఎస్ఎఫ్ఐ నాయకుడు దినేష్‌కుమార్, అంబేద్కర్ యూత్ నాయకులు లింగస్వామి, కళ్యాన్, ఓబులేసు, సుధాకర్, వెంకటరమణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



**బనగానపల్లె, డిసెంబరు 6, ప్రభాతవార్త:** పట్టణంలోని అవుకు మెట్ట వద్ద డా.బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిందని పేర్కొన్నారు. ఈసందర ్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శివనారాయణ మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషిచేసిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగిందనా ్నరు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అదేశాల మేరకు అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించామన్నారు. బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చెన్నయ్య మాట్లాడుతూ దళితులపై దళిత బహుజనులపై అత్యా చారాలు, మానభంగాలు, కుల వ్యవస్థపై పోరాడిన అంబేద ్కర్‌ని పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులు కడియాల జయరాముడు మాదిగ ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమునయ్యమాదిగ, ఎస్సీ ఎస్టీ మెజిస్ట్రేట్ కమిటీ మెంబరు బోధనం బాలనాగన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, శ్రీను మాదిగ, రాయుడు మాదిగ, బాలు మాదిగ, చిన్నపక్కీరమ్మ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం విజయవంతం



**ఆలూరు,డిసెంబరు 6,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్.ఎన్.పి. లోకరాజు ఆధ్వర్యంలో ఆలూరు నియోజకర్గ పరిధిలోని ఆలూరు,చిప్పగిరి,హాలహర్వి మండలాలు సంయుక్తంగా ఆలూరు భవిత కేంద్రంలో దివ్యాంగులకు ఉపకర ణాలను నిర్ధారణ శిబిరం శనివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా అలెస్కో కో-ఆర్డినేటర్ సురేంద్రబాపూజీ హాజరయ్యారు. మూడు మండలాల పరిధిలోని దివ్యాంగులకుఉచితంగా ఉపకరణాలు అందించుటకు నిర్ధారణ శిబిరంలో 90 మంది విద్యార్థులు హాజరై తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. వారి వైకల్యాన్ని బట్టి వీల్‌చైర్, ట్రైసైకిల్, సిపిచైర్ స్రాచెస్,వినికిడి యంత్రాలు ఆల వస్తువులును అందించుటకు నిర్ధారణ చేయడం జరిగిందని త్వరలో వీరికి పరికరాలు అందజేస్తామన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కె.సుజాత, మూడు మండలాలకు సంభంధించి సహిత విద్య ఉపాధ్యాయులు బి.రామదాసు, సురేఖ, అరుణ ఆయాలు, దివ్యాంగుల వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్



**నందికొట్కూరు,డిసెంబరు 6,ప్రభాతవార్త:** దళిత బహుజన అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని వక్తలు కొనియాడారు. శనివారం పి.వి.రావు మాలమహానాడు అధ్యక్షుడు డా.వెంకటేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 69వ వర్ధంతి సంధర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. నాయకులు బండారి శ్రీనువాసులు, పెరుమాళ్ళ మధు, చెరుకు నడిపెన్న, సగినేల భక్షాలు, కధిరి ధర్మరాజ్,రాజు, డాలు, వేల్పుల యేసురత్నం, శేషు, బి.సురేష్, లక్ష్మన్న పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**ఆస్పరి,డిసెంబరు 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలోని నల్లారెడ్డి స్వామి దేవాలయం ఆవరణంలో వెలుగొందు తున్న శ్రీఅయ్యప్పస్వామి 9వ పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వ హించారు. శనివారం అయ్యప్ప అయ్యప్పస్వామి బృందం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గురుస్వాములు గోవిందురాజులు, నరసప్ప స్వామి ఆలయంలో ఉదయం 7.30 నుంచి 8.30 వరకు అభిషేకం, 8.60 నుండి 11.30 వరకు హోమము అయ్యప్ప హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. 11.30 నుండి 12.30 వరకు పడిపూజ, భజన, అయ్యప్పస్వామి పాటలతో అఆయ ప్రాంగణంలో మారుమోగింధి. సాయంత్రం 5 గంటలకు అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఆశీఉలై గ్రామ పురవీధుల గుండా తిరుగుతు భక్తులకు దర్శనమిచ్చారు. నేషనల్ విద్యా సంస్థల అధినేత మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, రిటైర్డ విఆర్వఓ సీతారామిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు వెంకన్న, గ్రామ పెద్దలు సిద్ద రామయ్య, వెంకటరామిరెడ్డి, రంగారెడ్డి, రల్లారెడ్డి శంకర్, నల్లారి సూరి, రంగస్వామి, బసవరాజు, వీరేష్, సాయితేజ, రూపామోహన్, అయ్యప్పస్వాములు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**వెలుగోడు,డిసెంబరు 6,ప్రభాతవార్త:** డా.బి.ఆర్.అంబేద్కర్ 69 వర్ధంతి సంధర్భంగా వెలుగోడు పట్టణంలో ఎస్.డి.పి.ఐ శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం ప్రసిడెంట్ ఆరిఫ్‌హుస్సేన్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించి డా.బి.ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతు దేశ ప్రజాస్వామ్యాన్ని, సమానత్వాన్ని కాపాడేందుకు డా.బి.ఆర్.అంబేద్కరు అందించిన భారత రాజ్యాంగం అత్యంత విలువైన సంపద అని ఆయన మార్గం ఎప్పటికి చీకటిలోకి నెట్టదన్నారు. డిసెంబర్ 6వ తేదీని భారతదేశ చరిత్రలో ఒక చీకటి రోజు అని ఆయన అభివర్ణించారు. శ్రైశైలం అసెంబ్లీ ఉపాధ్యాక్షుడు ఆఫీస్‌షఫి, నాయకులు అబ్దుల్లాబేగ్, మోహబూబ్,బాష, సయ్యద్ ఫైజుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..!



**నంద్యాల హాస్పటల్,డిసెంబరు 6,ప్రభాతవార్త:** డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై ఐక్యంగా ఉద్యమిద్దామని ఏపి ఎస్సీ పిసిసిఆర్ మాజీ సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ పిలుపు నిచ్చారు. శనివారం డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సంధర్భంగా స్థానిక వైయస్సార్ నగర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవాసియా విద్యాలయం హాస్టల్ నందు ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు అంబేద్కర్ బావితరాలకు దిశా నిర్ధేశ ఉద్దేశించి మహనీయుడు రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై ప్రతిజ్ఞ తీసుకొని ఉద్యమిద్దామని ఆమె తెలిపారు. డా.బి.ఆర . అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన అంబేద్కర్ ముఖ చిత్రాన్ని భారతీయ కరెన్సీ నోట్లపై ముద్రించాలనే ప్రతిపాదన తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి కార్యదర్శి గద్దం సుబ్బరాయుడు, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి, లక్ష్మిదేవి, మమత, సౌజన్య, కమలాబి, రేవతి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

**నందికొట్కూరు,డిసెంబరు 6,ప్రభాతవార్త:**




పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్స వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ రఘురామచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రబ్బానీ గ్రూప్ అధినేత హాజీ మహబూబసాహెబ్, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని, క్రమశిక్షణతో చదివి మంచిపేరు తెచ్చుకోవాలని అప్పుడే కళాశాల పేరు వస్తొందని వారు తెలిపారు. అనతర విద్యార్థులు చేసి సాంస్రృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్‌బాబు, నరేంద్ర, వెంకటప్రసాద్, రియాజుద్దీన్, లక్ష్మన్న, వెంగన్న, చంద్రహాసన్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

**: అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి**



**హొళగుంద, డిసెంబరు06, ప్రభాతవార్త;** భారతదేశ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ సేవలు మరువలేనివని ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సి.హెచ్.నాగరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక సీజనల్ హాస్టల్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ 70వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత ప్రామాణికంగా కొలిచే రాజ్యాంగ రూపకర్త మానవ ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త, ఆర్థిక నిపుణుడు, న్యాయ కోవిదుడు, ప్రపంచ జ్ఞాని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని తెలిపారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్ర కొంకన ప్రాంతంలో రత్నగిరి జిల్లా అంభవాడా గ్రామంలో భీమాబాయి, రాంజీసక్పాల్ అనే దంపతులకు 14వ సంతానంగా జన్మించాడన్నారు. చిన్నతనంలోనే అంటరానితనాన్ని చూసి పాఠశాలలో చదువుకుంటున్నప్పుడు కుల వివక్షత, అంటరానితనాన్ని ఎదుర్కొని ఆధిపత్య విద్యార్థులు బెంచుల మీద కూర్చొంటే అంబేడ్కర్ కటిక నేలపై కూర్చొని చదువుకుని ఉన్నతంగా రాణించాడన్నారు. భారత రాజ్యాంగం రూపకర్తగా మారాడన్నారు. దళితులకు సమాన హక్కులు, ఎన్నో చట్టాలను తీసుకొచ్చాడన్నారు. దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....**

మండలకేంద్రమైన హొళగుందలో కాంగ్రెస్ పార్టీ హొళగుంద మండల కన్వీనర్ ఎం.అమానుల్లా, కార్యకర్తల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేడ్కర్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**కోడుమూరు,డిసెంబర్ 6, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో శనివారం ఉదయం భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత సంఘాల ప్రతినిధులు విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. దళిత వర్గాల ప్రజలంతా అంబేద్కర్ అమర్ ర హే అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం జిల్లా మాల మహనాడు ప్రధాన కార్యదర్శి మునుస్వామి ప్రసంగించారు. దళిత,బడుగు,బలహీన వర్గాల ప్రజల సంక్షేమాలకు అంబేద్కర్ చేసిన సేవలను ఎన్నటికీ మరువలేనివన్నారు. నేడు సమాజంలో పేదలకు,బడుగు,బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందంటే ఆ స్వరం బలం అంతా అంబేద్కర్ చలువనేన్నారు. భారత రాజ్యాంగ శాసనాలు అణగారిన వర్గాల్లో సాంఘిక,రాజకీయ విద్యా చైతన్యాలను రగిలించిన స్ఫూర్తి ప్రదాతను ప్రతి దళిత హృదయాలల్లో నిల్చిపోయ్యారన్నారు. స్థానిక దళిత సంఘాల నాయకులు కె.సింగరయ్య, కె.భీముడు, ఎస్.తిక్కన్న, కొప్పుల రాజు, దాసు,కాలువ గద్ద హరి,ఉప్పరి మల్లయ్య,మాల శ్రీను,తొలిసాపురం రంగముని పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించండి



**హొళగుంద, డిసెంబరు 6, ప్రభాతవార్త;** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదోని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, డీడీఓ రఘురామిరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రమైన హొళగుంద లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు సకాలంలో సేవలు అందించాలన్నారు. హొళగుంద నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్‌తో ప్రభుత్వం జరిపిన సర్వేలో హొళగుంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది డబ్బులు తీసుకుంటున్నారన్న ఆరోపణలపై విచారణ చేపట్టేందుకు ఆసుపత్రికి రావడం జరిగిందన్నారు. ఆసుపత్రికి వచ్చిన బాలింతలు, గర్భిణీలతో మాట్లాడుతూ ఆసుపత్రిలో ఎవరైనా డబ్బులు తీసుకుంటున్నారా లేదానని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశావర్కర్లకు, ఏఎన్ఎంలకు సమావేశం నిర్వహించారు. వైద్యులు బిందుమాధవి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలి



**గడివేముల, డిసెంబరు06, ప్రభాతవార్త;** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హిమవర్ష పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన గడివేములలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హెచ్ఎం వి.మంజులవాణి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి కౌతాళం మండల ఎంఈఓ-2 వి.శోభారాణి కుమార్తె ఎన్.హిమవర్ష అందించారు. ఈ సందర్భంగా హిమవర్ష మాట్లాడుతూ తాను లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకుని తనలాగా ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. చదువు యొక్క గొప్ప విలువను, ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..



**పెదకడబూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు పెద్దకడబూరు మండల కేంద్రంలో గ్రామ సచివాలయం 2 నందు లీశిశీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు మండల అధ్యక్షులు లీశి యువరాజ్ ఉపాధ్యక్షులు జె సతీష్ తిమ్మందొడ్డి జకరయ్య మరియు గ్రామ పెద్దలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రపంచానికి ఆదర్శవంతమైన నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే అని కొనియాడారు. అలాగే స్వార్థ రాజకీయ నాయకులు బహుజనులను ఆర్థికంగా సామాజికంగా ఎదగనీయకుండా అంబేద్కర్ వాదాన్ని ముందుకు పోనీయకుండా ఐక్యమత్యంగా ఉన్న జాతులను విచ్చినం చేసి ఆయన ఆలోచన విధానానికి తూట్లు పొడిచే విధంగా మనువాదుల రాజకీయ నాయకులు చేతులలో చంచాలుగా మారి అంబేద్కర్ కలలు గన్న సమ సమాజ నిర్మాణం గాలిలో పెట్టిన దీపం లాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా బహుజనులు సమిష్టిగా అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకొని పోవాలని కోరారు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం నాగరాజు యు సామేలు జె. ఏసన్న బి.రాజు కుమార్ ఎం. ఏసన్న జె. దేవపుత్ర బి. జయన్న కోరువ బజారి పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



**హొలహర్వి, డిసెంబరు 6, ప్రభాతవార్త;** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్.అంబేడ్కర్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాదిలింగ అన్నారు. శనివారం అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని గూళ్యం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి అంబేడ్కర్ దేశానికే ఆదర్శప్రాయుడ య్యాడన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రజలకు రాజకీయంగా, సామాజికంగా సమానహక్కులు పొందుపరిచి అందరూ ఎదగాలనే అభిమతమన్నారు. ప్రతిఒక్కరూ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఉచ్చురంగప్ప, బాలరాజు, గంగాధర్, సుధాకర్, రాజన్న, బాబు, అశోక్, వీరేష్ పాల్గొన్నారు.

## నేడు జె.హొసళ్లిలో లక్ష దీపోత్సవం

**హొలహర్వి, డిసెంబరు 6, ప్రభాతవార్త;** మండల పరిధిలోని జె.హొసళ్లి గ్రామంలో ఆదివారం శ్రీ పట్టదస్వామి లక్ష దీపోత్సవ కార్యక్రమం జరగనుంది. ఉదయం స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం మంగళహారతులు, కోలాట, నందికోలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం మంగళవాయిద్యాలతో స్వామివారి లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు. లక్ష దీపోత్సవ కార్యక్రమానికి ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలివస్తారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు పడదయ్యస్వామి, సిద్ధుస్వామిలు తెలిపారు.

## నిరుపేదలకు బియ్యం పంపిణీ

**వెల్దుర్తి,డిసెంబర్6,ప్రభాతవార్త**



వెల్దుర్తి పట్టణంలోని నారాయణరెడ్డి నగర్,పలు కాలనీల్లో నివాసముంటున్న నిరుపేదలకు శనివారం హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు ఆధ్వ ర్యంలో శనివారం బియ్యం పంపిణీ చేశారు.పట్టణానికి చెందిన అరుణ, నందకుమార్ దంపతుల కుమారుడు హృతిక్ పుట్టినరోజును పురస్కరించు కొని వారి తల్లితండ్రులు హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీని ఆశ్రయించారు.నిరుపేదలకు తాము తమ వంతు సహాయ సహకారాలు చేస్తామన్నారు. అయితే వారు బియ్యం,నిత్యావసరవస్తువులు హరిసింహానాయుడు చేతుల మీదుగా నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్లలో జరుపుకునే పండుగలు,శుభకార్యక్రమాల సమయంలో మీరు చేసుకున్న,పంచాలనుకున్న దానిలో కొంత నిరుపేదలకు ఇవ్వడంతో వారి ఆకలిని తీర్చిన వారవుతారన్నారు.ఫలితంగా ఆ దేవుని ఆశీస్సులు మీ కుటుంబానికంతా ఉంటాయన్నారు.మంచి మనస్సుతో తమ సొసైటీ వద్దకు వచ్చిన ఆ తల్లితండ్రులను సొసైటీ తరపున అభినందించారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ సభ్యులు ఈశ్వరయ్య,అంజి,శీను,న్యాయవాది షేక్షావలి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారి..

**కోసిగి, డిసెంబరు 6, ప్రభాతవార్త :**



కోసిగిలోని 13వ అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ శనివారం అకస్మికంగా తనిఖీ చేసారు..డిప్యూటి ఎంపిడివో ఈశ్వరయ్య స్వామితో కలసి ఆయన పర్యటించారు.. అనంతరం పంచాయతీ సమీపం లోనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రంకు వెళ్లారు.. కేంద్రంలోని రికార్డులను, స్టాక్ రిజిస్టార్‌లను ఆయన పరిశీలించారు. కేంద్రంలో ఉన్న చిన్నారులతో ముచ్చటించారు.. రోజు మీకు టీచర్ గుడ్లు ఇస్తుందా..పోషకాలతో కూడిన ఆహారం ఇస్తుందా అని ఆరా తీసారు..తమ టీచర్ రోజు తమను ఇంటి నుండి ఇక్కడికి తీసుకొచ్చి ఉడికిపెట్టిన గుడ్లు, అన్నం, పప్పు, రసం లాంటివి పెడుతారని పిల్లలు చెప్పడంతో డిపివో కేంద్రంలో ఉన్న కోడి గుడ్లను పరిశీలించారు..ఎక్కువ రోజులు నిల్వ ఉంచకుండ గుడ్లను ఎప్పటికప్పుడు పిల్లలకు అందించాలని టీచర్ వరలక్ష్మిని ఆదేశించారు.. పౌష్టికాహారంను కూడా సకాలంలో అందించి పిల్లల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.. రికార్డుల ప్రకారం ఉన్న స్టాక్‌ను గమనించి సంతృప్తిని వ్యక్తం చేసారు.. ఇదే సమయంలో అక్కడే ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడారు.. పిల్లలకు, తల్లులకు సక్రమంగా వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందించాలన్నారు.. ఎక్కడ కూడ జ్వరాలు రాకుండా చూసుకోవాలని కోరారు.. అనంతరం పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలకు వెళ్లారు.. అక్కడ ఉపాధ్యాయ సిబ్బంది తక్కువగా ఉండడంతో వారిపై మండిపడ్డారు.. ఈ విషయాన్ని జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్తానన్నారు.. అంతేకాక ఇదే పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంను తనిఖీ చేసారు.. అక్కడ ఇన్‌స్ట్రక్టర్ లేకపోవడంతో ఆరా తీసారు.. దివ్యాంగులైన పిల్లలను గమనించి అటెండెన్సును తనిఖీ చేసారు.. అక్కడి నుండి కోసిగి మేజరు పంచాయతీ కార్యాలయం చేరుకుని అక్కడ ఎంపీడివో, ఉప ఎంపిడీవో, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి



**పగిద్యాల, డిశంబరు 6,ప్రభాతవార్త :** నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం పగిద్యాల మండలం లక్ష్మాపురం, మండల కేంద్రమైన పగిద్యాల దళితకాలనీలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. లక్ష్మాపురంలోని సిఎస్ఐ చర్చిసంఘపెద్దలు, యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసిన నివాళ్ళుఅర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం అనీ నినాధాలు చేశారు. మండల కేంద్రమైన పగిద్యాల దళితకాలనీలోని అంబేద్కర్‌యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వేచ్ఛా, సమానత్వం, ముఖ్యంగా అందరికీ ఓటు హక్కును సాధించిన మహానీయుడనీ, ఆయన సేవలను చిరస్మరణీయంగా సూర్య చంద్రాదులు ఉన్నంత కాలం నిలిచివుంటాయనీ సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న అన్నారు. నాయకులు దొంతులవెంకటేశ్వర్లు, గొల్ల తిమ్మయ్య, మస్తాన్, చెంచు పరిమళ, కొల్లం మోసె, సంగెం ఇజ్రాయిల్, కొల్లం చిన్న మోషి, పెరుమాళ్ళ మధు,సుధాకర్, రాజు, మల్‌రెడ్డిఓబులేషు, దండు సామేల్, సురేష్,లక్ష్మన్న, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యం

**ఆదోనిలీగల్, డిసెంబరు06, ప్రభాతవార్త;**

రైల్వే ప్రయాణికుల భద్రతే ప్రధాన ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఆదోని రైల్వే ఆర్‌పీఎఫ్ ఎస్ఐ మల్లేశ్వరయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైల్వేస్టేషన్‌లలో అనుమానస్పద వ్యక్తులు కనపడితే అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి విచారణ చేపడతామన్నారు. రైళ్లల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అనుమానస్పద వ్యక్తులు ఇచ్చే తిను బండారాలను తీసుకోరాదన్నారు. వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రైళ్లల్లో ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణం చేయాలన్నారు. రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. రైల్వే ప్రయాణికుల భద్రత ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రయాణంలో ప్రతి వ్యక్తి విలువైన ఆభరణాలు, వస్తువులతో ప్రయాణించకూడదన్నారు. ప్రయాణికుల భద్రతకై రైల్వే పోలీసులు ప్రతినిత్యం కృషి చేస్తారన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించాలి



**మంత్రాలయం, డిసెంబరు06, ప్రభాతవార్త;** మండలంలోని సూగూరు గ్రామంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. రైతు సంఘం మంత్రాలయం మండల కార్యదర్శి ఎస్.వీరేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నా యన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక చాలా ఇబ్బందులకు గురవుతు న్నారన్నారు. పత్తి రైతులకు, మిరప రైతులకు, ఉల్లి రైతులకు పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడం బాధాకరమన్నారు. నష్ట పోయిన రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కె.యోగప్ప ఆచారి, కార్యదర్శిగా కాశీం, ఉపాధ్యక్షు లుగా నాగేష్, కె.బ్రమ్మయ్య, సహాయ కార్యదర్శులుగా రాముడు, కె.చంద్రప్ప, కమిటీ సభ్యులుగా బి.శివరాముడు, రాగప్ప, నాగేష్, రాముడు, బట్ల రంగన్న, ఆంజనేయ, కే.భైరప్ప, ఖాజావలి, కమ్మరి మౌనేష్, సి.తాయన్న, సి.గోవిందు, సి.గోపాల్‌తో పాటు మరో 28 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## ప్రాణ భద్రతకు శిరస్త్రాణమే(హెల్మెట్) రక్షణ..

**కోసిగి, డిసెంబరు 6, ప్రభాతవార్త :**

వాహనాలపై ప్రయాణం చేసే సమయంలో శిరస్రానం భద్రత కలిగిస్తుందని, హెల్మెట్ వాడడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని కోసిగి ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు..వాహనాల తనిఖీలలో భాగంగా శనివారం సాయంత్రం ఎస్ఐ రమేష్‌రెడ్డి తన సిబ్బందితో కలసి ప్రధాన కూడళ్ల వద్ద హెల్మెట్ ధరించడంపై అవగాహనను ఏర్పాటు చేసారు.. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వాహనదారుడు, అలాగే వెనుక కూర్చున్న వ్యక్తితో సహా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు..ఈ హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఇది తలను కాపాడుతుందన్నారు.. ముఖ్యంగా ప్రయాణం చేసే సమయంలో గాలి, ధూళి, పురుగుల నుండి రక్షణతో పాటు కళ్లల్లో పురుగులు పడకుండ, చెత్త రాకుండ కాపాడుతుందన్నారు.. చలికాలంలో గాలి వేగం, చలి, ఎండకాలంలో వేడి వంటి ప్రభావాలను ఈ హెల్మెట్ నియంత్రిస్తుందని తెలిపారు..హెల్మెట్ ధరించడం ద్వారా ఇంట్లో ఉండే కుటుంబం ఆశలు నిరాశలు కావన్నారు.. ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సూచించారు.. కాగా హెల్మెట్ ధరించడం ఒక చిన్న చర్యలాగా కనిపించినా అది ప్రతి ప్రమాద రహితమైన చర్యగా గుర్తిస్తుందన్నారు..హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తున్న వాహన దారుడికి ఎస్ఐ రమేష్‌రెడ్డి ప్రశంస పత్రం అందించారు..

## పట్టణంలో ఘనంగా డాక్టర్‌బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**ఆత్మకూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**



మాలమహానాడు, ఎమార్పీఎస్ దళిత సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని పాతబస్టాండ్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుంకన్న హాజరైయ్యారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లులు అర్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జాతి ముద్దు బిడ్డ భారత రాజ్యాంగ నిర్మాత స్వాతంత్ర సమరయోదుడు, అనాగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనుబావుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని ఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఆర్థిక వేత్త రాజకీయ వేత్తగా దేశానికి చేసిన సేవలు ఎనలేనివి అని కొనియదారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు మల్లె ఏలిషా, జిల్లా నాయకులు మురహరి మల్లయ్య, ఎమార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బాషపోగుల దరగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జన్న, మాలమహానాడు నియోజకవర్గ నాయకులు సగినాల రవికుమార్, ఎమార్పీఎస్ మండల అధ్యక్షుడు వనమాల పుల్లయ్య, జిల్లా నాయకులు నాగయ్య, దేవసహాయం, వెంకటరమణ, నాయకులు పాలమర్రి సుధాకర్, చిలుకనాని, రామారావు, రత్నకర్, జ్ఞానముత్తు, నాగప్రసాద్, తిమ్మయ్య, మహేంద్ర, నాగులు, రాముడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ సుధాకర, మద్దిలేటి పాల్గొన్నారు.

## నేడు జోనల్ స్థాయి ఇండోర్ ఆటల పోటీలు



**ఆదోని డిసెంబర్ 6 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రతి ఏడాది రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదోని జోనల్ స్థాయి ఇండోర్ ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఆదివారం శ్రీ మల్లికార్జున విద్యాలయ హై స్కూల్ లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సైఫుల్ల కార్యదర్శి, మేఘనాథ్ రెడ్డిలు తెలిపారు. శనివారం రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఇండోర్ ఆటల పోటీల్లో భాగంగా చెస్, రూబిక్ క్యూబ్, డ్రాయింగ్, హెలిక్యుషన్, క్విజ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే ఆయా పాఠశాలల కరస్పాండెంట్లకు వివరాలు తెలపడం జరిగిందని, ఆటల పోటీల్లో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటుకోవాలన్నారు. క్రీడా పోటీలకు సంబంధించి తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు పూర్తి సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుందని సభ్యులు తెలిపారు. నవంబర్ 13, 14వ తేదీల్లో ఆదోని జోనల్ స్థాయి అవుట్డోర్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు దాదాపు 2000 మంది దాకా పాల్గొంటారని, క్రీడ పోటీలకు వచ్చే విద్యార్థులకు భోజన వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే క్రీడా పోటీల కార్యక్రమాన్ని మీడియా మిత్రులు తప్పకుండా రావాలని కోరారు. క్రీడా పోటీలకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్లు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవచూపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రోటరీ క్లబ్ సభ్యులు జీవన్ సింగ్, సునీల్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ప్రశాంత్ గాంధీ, సందీప్ రెడ్డి, సాబీర్ అహ్మద్, హుస్సేన్ భాష, పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు పలువురు నివాళులు



**మద్దికెర, డిసెంబరు06, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ 69వ వర్ధంతిని నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ న్యాయ కోవిందుడు, ఆర్థివేత్త, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర వహించిన డా.బి.ఆర్.అంబేడ్కర్ సేవలు మరువలేనివన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. తహసీల్దార్ గుండాల నాయక్, ఎంపీడీఓ కొండయ్య, సర్పంచ్ సుహాసిని, ఎంపీపీ అనిత,డాక్టర్ వలి, పుల్లన్న, బండారు అంజి,ఎంపీటీసీ అంజి, జయన్న, సంజీవరావు, రాఘవేంద్ర, ఆనంద్, బత్తిని సురేష్, శివ, కవి జీవరత్నం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్క్రబ్‌టైఫస్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలి



**గోనెగండ్ల,డిశంబరు,6,ప్రభాతవార్త :** స్క్రబ్‌టైఫస్ అనే కీటకం పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి డాక్టర్ రఘు అన్నారు.శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన పరిశీలించారు.అక్కడి సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో స్క్రబ్ టైఫస్ అనే కీటకం (నల్లిలాగా ఉంటున్న కీటకం) ద్వార వచ్చే వ్యాధి పట్ల ప్రజలు అ ప్రమత్తంగా ఉండాలని కోరారు.అందుకు గాను ప్రజలకు ఆ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని కోరారు.ఈ స్క్రబ్ టైఫస్ అనే కీటకం కుడితే శరీరంపై నల్లని మచ్చలు దద్దుర్లు,ఎర్రబడతాయని వారం,పది రోజుల తరువాత జ్వరం,తలనొప్పి,కండరాల నొప్పులు,జీర్ణసమస్యల రూపంలో ఇన్‌ఫెక్షన్ బయట పడుతుందని ఆయన తెలిపారు.సకాలంలో గుర్తించి చికిత్స చేయించక పోతే తీవ్రశ్వాస సంభందమైన సమస్యలు వస్తాయని దీనికి యాంటిబయాటిక్స్ ద్వార చికిత్స అందించవచ్చునని తెలిపారు.కావున ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో పర్యటించి ఈవ్యాధి లక్షనాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధా,సామాజిక ఆరోగ్య అధికారి మేరిగోల్డ్,ఆరోగ్యవిస్తరణ అధికారి హనుమంతు,వేణుగోపాల్,ఖలీల్ పాల్గొన్నారు.

## వైభవంగా హిందూ సమ్మేళన మహోత్సవం



**మద్దికెర, డిసెంబరు06, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో శనివారంనాడు హిందూ సమ్మేళన మహోత్సవం వైభవంగా జరిగింది. గ్రామంలో హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి జెండా చేతపట్టి హిందుత్వం ఎంత గొప్పదో చాటేవిధంగా అనుమతి మద్దమ్మ గుడి నుంచి శ్రీ విద్యాసాయి జూనియర్ కాలేజీ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ హిందూ సమ్మేళనం సభ నిర్వహించారు. సహ ప్రాంత ప్రచారక్ విశాఖపట్నం జనార్దన్, స్వామిజీ గురుసేవానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతదేశంలో ఉన్నటువంటి హిందుత్వం, నిజాయితీ, క్రమశిక్షణను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలకు మంజూరు అయిన యూనిట్‌ను గ్రౌండింగు చేసి వారి జీవన స్థితి పెంచండి



**కోవెలకుంట్ల, డిశంబరు 6,ప్రభాతవార్త :** మహిళల అర్థిక అబివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరము ప్రశమిస్తుందని వారిక మంజూరు అయని యూనిట్‌ను గ్రౌండింగు చేసి వారి అర్థిక జీవన స్థితిన పెంచాలని డిఆర్‌డిఎ పిడి శ్రీదరరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల మండల మహిళా సమాఖ్యా కార్యాలయంలో ఈ నెల 3వ తేదిన నుండి నాల్గు రోజుల పాటు మహిళల అర్థిక పుష్టిపై అవగాహణ కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారు, ఇందులో బాగంగా శనివారము ఎపియం చంద్రశేఖరు అద్యక్షతన జరుగుతున్న అవగాహణ కార్యాక్రమానికి పిడి శ్రీదరరెడ్డి తనికీ చేశారు ఈ సందర్బముగా పిడి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం వివిద పథకాలు మంజూరు చేస్తున్నది వాటిని గ్రౌండింగు చేసి వారిని అర్థికంగా బలోపేతము చేయాలని సూచించారు.

## స్క్రబ్ టైఫస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**దేవనకొండ, డిసెంబరు06, ప్రభాతవార్త;** ప్రజలు స్క్రబ్ టైఫస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘు అన్నారు. మండలకేంద్రమైన దేవనకొండలోని ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం సంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ అనేది ఒక చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్ అని, ఇది సాధారనంగా పొలాలు, గడ్డి పొదలు, పశువుల పాకలు వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందన్నారు. కాటు వేసిన చోట నల్లమచ్చ (ఎస్కార్) ఏర్పడుతుందన్ననరు. తీవ్రమైన జ్వరం వస్తుందన్నారు. ఐదు రోజులకంటే ఎక్కువ రోజులు జ్వరం, శరీరంపై నల్లమచ్చ, తలనొప్పి, శరీర నొప్పులు, శ్వాసలో ఇబ్బంది, బలహీనత ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలన్నారు. పొలాలు లేదా గడ్డి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పూర్తిగా ప్రజలు చేతులు, కాళ్లకు వస్త్రాలను ధరించాలన్నారు. కాళ్లకు బూట్లను వేసుకోవాలన్నారు. స్క్రబ్ టైఫస్‌కు గురైతే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని చికిత్సలు పొందాలన్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వైద్యాధికారి కళ్యాణ్, సామాజిక ఆరోగ్య అధికారి భాగ్యలక్ష్మి, పర్యవేక్షకులు శ్రీధర్, ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వేల పట్ల నిర్లక్ష్యం తగదు



**చాగలమర్రి, డిసెంబరు 6, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఎంపీడీవో తాహెర్ ఉశేన్ కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ప్రభుత్వం చేపట్టిన సర్వేలపై జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటి ఎంపీడీవో తారకేశ్వరీ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కౌసల్యం, వాట్సాప్ గవర్నెస్, తల్లికివందనం, ఈకేవైసీ, చైల్డ్ అధార్, బయోమెట్రిక్ అప్‌డేట్, సిటిజన్ ఈకెవైసీ తదితర సర్వేలను త్వరగా పూర్తిచేయాలని కోరారు. పరిపాలన అధికారి రాజేంద్ర ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న రియల్ ఏస్టేట్ వ్యాపారి

**చాగలమర్రి, డిసెంబరు 6, ప్రభాతవార్తః**



మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఓ కాంప్లెక్స్‌లో జీవనోపాధి కోసం గ్యాస్ స్టౌవుల విడి భాగాలు అమ్ముకొని జీవనం సాగిస్తున్న మహమ్మద్ ఫరూక్ అనే యువకుడికి చక్రం సంస్థల అధినేత, ప్రముఖ రియల్‌ఏస్టేట్ వ్యాపారి జిల్లా బేస్‌బాల్ అధ్యక్షులు ముల్లా షబ్బీర్ అహమ్మద్ శనివారం ఆర్థికసాయం అందజేశారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మహమ్మద్ ఫరూక్ షాపులో గ్యాస్‌స్టౌవ్‌లు సిలిండర్ల విడిభాగాలు తీసుకెళ్లడంతో జీవనోపాధికి గండిపడిందని మహమ్మద్ ఫరూక్ విచారం వ్యక్తం చేస్తు రిపేరికి సంబంధించి సామానులు కూడ తీసుకెళ్లడంతో ఇబ్బందులు పడుతున్నానని ముల్లా షబ్బీర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి ఉదార స్వభావంతో ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో ముల్లా ఖాదర్ బాష, చాంద్‌బాష, నూర్ బాష, మాబు వుశేని, పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం : మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, డిసెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం తన క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ అందరికి సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత అని కొనియాడారు. సమసమాజ నిరామణంలో బాబా సాహెబ్ చేసిన కృషికి గుర్తింపుగా ప్రపంచ దేశాలు ఐక్యరాజ్య సమితి సైతం ఆయనను సింబల్ అఫ్ నాలెడ్జిగా గుర్తించాయని తెలిపారు. అంబేద్కర్



ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఫరూక్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీదేవి, నాగార్జున నంద్యాల మార్కెట్‌యార్డు డైరెక్టర్ సుమలత, జెపి, బ్యాంకు తిమ్మయ్య, మాజీ కౌన్సిలర్ దేవరపాటి రవికుమార్, కొండారెడ్డి, నంద్యాల మండల టీడీపీ కనీ ్వనర్ మునగాల విశ్వనాథ్‌రెడ్డి, కొమణి మల్లిఖార్జున, బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్తా, మిద్దె ఉశేని, త్రిలింగేశ్వర్‌రెడ్డి, రంగప్రసాద్, ఓబుల్‌రెడ్డి, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ అభివృద్ధికి.. ప్రణాళికలు



**కర్నూలు, డిసెంబర్ 06, ప్రభాతవార్త :** కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్, సిటీ ప్లానింగ్ సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా నిరంతర త్రాగు నీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, పచ్చదనం, రవాణా సౌకర్యాలు, ఔటర్ రింగ్ రోడ్, ఫ్లైఓవర్లు మరియు పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలనిఅమె సూచించారు. ఈ మౌలిక సదుపాయాల ఏర్పాటుకు జల శక్తి, అమృత్, పీఎం గతి శక్తి, స్వచ్ఛ భారత్ మిషన్, స్వదేశీ దర్శన్, నేషనల్ గ్రీన్ ఎయిర్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. తుంగభద్ర, హంద్రీ నదులు మరియు కేసీ కెనాల్ శుభ్రతకు ప్రత్యేక చర్యలు అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. జగన్నాథ గట్టుపై ఒక ప్రధాన పార్క్‌తో పాటు నగరంలో మరో మూడు పార్కుల అభివృద్ధి కూడా ప్రణాళికల్లో ఉండాలని తెలిపారు. అన్ని అంశాలకు అనుగుణంగా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్టులు రూపొందించి మార్చి నెలాఖరు నాటికి రాష్ట్ర ప్రభుత్వానికి పంపే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రణాళికల రూపకల్పనలో మంత్రి టీజీ భరత్, ఇంచార్జి మంత్రి మరియు పార్లమెంట్ సభ్యుడు బస్తి పాటి నాగరాజు సూచనలను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఇంచార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాషా, డీఈలు గిరిరాజ్, పవన్, కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# సర్వీసు రోడ్డు వేసేందుకు అటంకపరిస్తే చర్యలుంటాయి

**- సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి**



**పాములపాడు, డిసెంబరు 6, ప్రభాతవార్త:** పాములపాడు మండలం రుద్రవరం గ్రామంలో జాతీయరహదారి ఫ్లైఓవర్ పక్కల ఒకవైపు సర్వీసురోడ్డు నిర్మించారు. మరో వైపు సర్వీసు రోడ్డు నిర్మించలేదు. మరో వైపు నిర్మించేందుకు ప్రజలు అటంకపరుస్తున్నారు. కారణం సర్వీసురోడ్డు నిర్మించిన వైపు సర్వీసురోడ్డు స్థలాల్లో ఇళ్ళను ఇంకా పడగొట్టలేదని వారి స్థలాలను పూర్తిగా స్వాధీనం చేసుకుంటేనే మరోవైపు సర్వీసురోడ్డు నిర్మించేందుకు అంగీకరిస్తామని గ్రామస్థులు తెలపడంతో శనివారం ఆత్మకూరు సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి తహశీల్దార్ సుభద్రమ్మ, పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు, కొత్తపల్లె ఎస్ఐ జయశేఖర్ గౌడ్ పోలీస్ సిబ్బందితో వెళ్లి గ్రామప్రజలతో చర్చించారు. సర్వీసురోడ్డుకు కేటాయించిన స్థలంలో ఉన్న ఇళ్ళను మీరే తీసివేసుకోండి లేదంటే మూడు రోజుల తరువాత కూలగొడతామని అధికారులు హెచ్చరించారు. గ్రామస్థులు మూడురోజుల్లో తీసేసుకుంటామని సానుకూలంగా స్పందించారు. ఈకార్య క్రమంలో పి ఎస్ఐ శ్రీకాంత్, ఆర్ఐ ఖాజా బి, మండల సర్వేరు భాస్కర్, పిఎస్కేకంపెనీ సిబ ్బంది పాల్గొన్నారు.

# పెద్దహరివాణం మండల అభివృద్ధికి

**- ప్రజలు భూమిని ఇచ్చేందుకు ముందుకు రావడం సంతోషకరం**
**- రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప**



**ఆదోనిటౌన్, డిసెంబరు06, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా కర్నూలు జిల్లాలో పెద్దహరివాణం గ్రామాన్ని మండలంగా ప్రకటించడం పట్ల ఆ గ్రామ ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పెద్దహరివాణం మండల అభివృద్ధి కోసం పెద్దహరివాణణ గ్రామ ప్రజలు తమ సొంత భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా ఉచితంగా అందించడానికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. పొరప్ప బజ్జన్న కుమారుడు పొరప్ప గారు ఒక ఎకరా భూమి, పొరప్ప దేవేంద్రప్ప గారి కుమారులు పొరప్ప గర్జప్ప, పొరప్ప రాజా, ఒక ఎకరా భూమిని ఇస్తున్నట్లు తెలిపారు. వారికి, వారి కుటుంబానికి పెద్దహరివాణం మండల అభివృద్ధి కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. పెద్దహరివాణం బస్టాండు నుంచి చెక్‌పోస్టు వరకు భూమి ఇవ్వడానికి ప్రజలు స్వచ్ఛందంగా, మరికొందరు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే వారి పేర్లను కూడా ప్రకటిస్తామని తెలిపారు.

# శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు మందులు విరాళం



**శ్రీశైలంప్రాజేక్టు, డిసెంబరు06, ప్రబాతవార్త** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నడపబడుతున్న వైద్యశాలకు శనివారంనాడు రాజుగౌడ్ మరియు ఎల్.సంధ్య హైదరబాద్‌కు చెందిన దాతలు శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు విరాళంగా పలురకాల మందులను అందజేసారు. ఈ సందర్భంగా దాతలు మాట్లడుతూ ఈ ఔషదాల విలువ సుమారు రూ.1.24 లక్షలు వరకు ఉంటుందని తెలిపారు. కాగా దాతలు ఈ ఔషధాలను అదికారులకు, సిబ్బందికి అందజేయడం జరిగింది.

# మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో అంబేద్కర్ కు నివాళులు

**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 7 ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కర్నూలు నగరంలోని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను అందించిందని నేతలు అన్నారు. ఆయన మనకు చూపించిన దారులు ఇవాళ కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం విద్య, ఉపాధి, సంక్షేమ రంగాలలో అంబేద్కర్ ఆలోచనల దిశగా కృషి చేస్తోందని చెప్పారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యాన్ని ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన స్థాయికి చేర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూ ర్ అలీఖాన్, మాజీ కార్పొరేటర్ గున్నామార్క్, నాయకులు ఏసన్న, భాస్కర్ రావు, మణి ప్రకాష్, పెంచలయ్య, ప్రవీణ్ కుమార్, ఈశ్వర్, మోహన్, శ్రీను, అనంతయ్య, మాదవరాజు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు శ్రీధర్, జయశ్రీయాదవ్, తెలుగుయువత జిల్లా అధ్యక్షులు అబ్బాస్, రాజశేఖర్ రెడ్డి, బాషా, బీసన్న, నరేష్ యాదవ్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



# హోంగార్డ్స్‌కు అన్ని వేళల అండగా నిలుస్తాం

**నంద్యాల, డిశంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి** హోంగార్డ్స్ సంక్షేమానికి అన్ని వేళల అండగా నిలుస్తామని జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ భరోసి ఇచ్చారు. శనివారము ఉదయము స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంల నందు 63వ హోంగార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకుల ఘనంగా నిర్వహించారు ఇందులో .జిల్లా యస:పి పాల్గొని గౌరవ వందనము స్వీకరించారు. ఈసందర్భముగా ఏర్పాటు చేసిన సమవేషములో యస్‌పి మాట్లాడుతూ పోలీసు శాఖలో సిస్వార్థ సేవయే మా దృఢ నిశ్చయము అనే ఉద్దేశ్యముతో నిష్కామ సేవ చేస్తున్న హోంగార్డులందరనికి నా అబినందనలు సమాజములో శాంతి భద్రతలు పరిరక్షించుటలో పోలీసులతో కలిసి పని చెయ్యడము గొప్పదని పోలీసు సిబ్బందితో పోలిస్తే హోంగార్డులకు సౌకర్యాలు తక్కువ ఉన్నా కూడా కొన్ని సందర్భాల్లో వారి కంటే ఎక్కువ సేవలు చేస్తున్నారు, ఈ విషయములో నంద్యాల జిల్లా పోలీసు శాఖ తరుపున హోంగార్డ్సులకు అబినందనలు తెలిపారు. బ్రిటీషు పాలననుండి దేశం అపుడే విముక్తా పొంది ఉన్న తరుణంలో ప్రజలకు అందుబాటులో




ఉంటూ రక్షణకల్పిస్తూ సమాజములో చలరేగే అలజడులను శాంతి యుతముగా అదుపు చేసేందుకు ఇతర సేవలు అందించేందుకు అనువుగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛందగా సేవ సంస్థలు ఏర్పాటు చేసుకోవాలని 1959మార్చి నెల లో కేంద్రకేబినెట్ మరియు హోంమంత్రిత్వ శాఖ సిఫార్సు చేయటము జరిగింది. 1962చైనా యుద్దంతారము ఫీల్డు మార్షల్ జనరల్ కరియప్ప సలహా మేరకు స్వచ్ఛంద సేవ బృందాల ను హోంగార్డుగా గుర్తించాలని దేశ వ్యాప్తంగా అదే పేరుతో పని చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం అదేశించింది. అలాగే 1963లో హోంగాడర్డు అర్గనైజరు మొట్టమొదట ఏపిలో ప్రారంభమైందని చెప్పారు.

# కోడుమూరులో వంద శాతం ఉత్తీర్ణతను సాధించాలి

**- అద్యాపక బృందంను హెచ్చరించిన డిఇవో శ్యాముల్‌పాల్**

**కోడుమూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** కోడుమూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలల్లో పదవతరగతి పరీక్షల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణతను తీసుకురావాలని జిల్లా విద్యాధికారి శ్యాముల్‌పాల్ అద్యాపక బృందాన్ని హెచ్చరించారు. శనివారం సాయంత్రం స్థానిక జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. గత ఏడాదిలో ఉత్తీర్ణత శాతంలో కోడుమూరులో చివరి స్థానం రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సారి ఇక్కడ తప్పని సరిగా వంద శాతం ఉత్తీర్ణతను తీసుకురావాలని సూచించారు. అందుకే ఈ సారి జరిగే జిల్లా వ్యాప్తంగా ఉన్న 361 జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదవతరగతి చదివే విద్యార్థులు వంద శాతం ఉత్తీ ర్ణత శాతం సాధించేందుకు వంద రోజుల యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేశామన్నారు. ఈ వందరోజుల్లో విద్యార్థులను పదవతరగతిలో ఉత్తీర్ణత సాధించేందుకు అద్యాపక బృందంకు ఇది వరకే తాము



జిల్లా కేంద్రంలో సమీక్షించామన్నారు. అందులో భాగంగా ఇప్పటి నుంచి అద్యాపకులకు సెలవులు ఉండవని, విద్యార్థులకు సెలవు దినాల్లో కూడా పాఠశాలల్లో ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని సూచించారు. అంతే గాక విద్యార్థులకు ఉత్తీర్ణత శాతం సాధించే భాద్యత అద్యాపకులపైనే ఉందని, అదే విధంగా ఆ ఫలితాలను భట్టే బదిలీలు, ప్రమోషన్లు ఉంటాయన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు టెస్టు పరీక్షలను నిర్వహించే ప్రక్రియను నిరవధికంగా నిర్వహించాలన్నారు.

**పాఠశాల ప్రహరీ గోడకు వేసిన అక్రమంగా వేసిన బంకులను తక్షణమే తొలగించండి :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీగోడకు వేసిన అక్రమ బంకులను వెంటనే తొలగించాలని జిల్లా విద్యా శాఖాధికారి శ్యాముల్‌పాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. వారికి చివరి అవకాశంగా నోటీసులు ఇవ్వండని ఆ లోపలా తీసువేయక పోతే చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సమస్యపై ఇక్కడి విద్యార్థి సంఘం నాయకులు రంగస్వామి డిఇవోకు ఫిర్యాదు చేశారు. ఈయన వెంట పాఠశాల అద్యాపక బృందం అనిత కుమారి, ఎల్లారెడ్డి, సోమశేఖర్, ఆదామ్, షఫీ, ఫిజికల్ డైరెక్టర్ కిశోర ,సురేంద్ర నాయుడు, గాజుల క్రిష్ణమోహన్, కుమార్ నాయుడు, పుల్లయ్యలు ఉన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాదిపై ప్రజల్లో విస్తృత అవగాహణ కల్పించండి

**నంద్యాలచ, డిశంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి :** నల్లి ఇతర కీటకాల ద్వారా సంక్రమించే స్క్రబ్ టైపస్ వ్యాది పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విస్తృత అవగాహణ కల్పించాని జిల్లా కలెక్ట రాజకుమారి అన్నారు. శనివారము కలెక్టరు చాంబరు నుండి స్క్రబ్ టైపస్ వ్యాదినియంత్రణపై వైద్యాదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షలో వైద్యాదికారి వెంకట రమణ, పాపిడ్స్పేన్స్ టీం సభ్యులు .శ్రీనివాసరావు, రవీంద్రనాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భములగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా స్క్రెబ్ టైసు కేసులు ్మంవు స్క్రబ్ టైఫిస్ కేసులు నమొఓదుయ కానఉందా గ్రామ ప్రజలను అప్రమత్తంగా చేస్తు అవగాహణ కల్పించయాలని న్నారు. జ్వరము లక్షఖాలను కనబడవే వెంటనే ప్రభుత్వం అసుపత్రిన్నారు. స్కబ్‌టైఫన్ అని ఈవ్యాది



,చగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వస్తుందరని ముఖ్యంగా పొలాలు గడ్డి ప్రదేశాలు,. పొదులు పశువుల కాటిళ్ల వంటిపొలులు గడ్డి ప్రదేశాలు ఈ పురుగు ఎక్కువగ ఖఉండే అవకాశము ఉందనరి డాక్టర్లు కలెక్టరుకు నివేదించారు. ,ఇగ్గర్ కాటువేసిన ప్రదేశంలో నల్లని మచ్చ కనిపించడము ఈవ్యాదికి ప్రత్యేక లక్షణాలన్నారు. 5 రోజులకు పైగా జ్వరము తలనోప్పి, శరీర నొప్పులు, బలహీనత శాసలో ఇబ్బంది లక్షణాలు కనిపిస్తే స్క్రటబ్ టైఫస్ అనుమానము కలుగుతుందని రక్త పరీక్ష ద్వారా ఈవ్యాదిని నిర్ధరించవచ్చుని తెలిపారు.

# రాష్ట్రస్థాయి నైట్ వాలీబాల్ టోర్నమెంట్ క్రీడలను విజయవంతం చేయండి

**ఆత్మకూరు, డిసెంబర్06, ప్రభాతవార్త:** స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 8,9 తేదిలలో రాష్ట్రస్థాయిలో జరిగే నైట్‌వాలీబాల్ క్రీడలను విజయవంతం చేసే విదంగా క్రీడాకారులు ముందుకు రావాలని ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్, స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన పస్పిల్ మున్నాలు అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్‌టిఆర్ కేవికే స్టేడియంలో నైట్ వాలీబాల్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గౌరవ అధ్యక్షులు రేడియం నూర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నైట్ వాలీబాల్ క్రీడ టోర్నమెంట్‌లకు విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి,



కర్నూలు, నంద్యాల జిల్లా వాలీబాల్ జట్లు పాల్గొంటారని అన్నారు. ఈ క్రీడలకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి కృషి చేశారని అన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొని విజయం సాధించిన జట్లకు మొదటిబహుమతి రూ.12వేలు, రెండోవ బహుమతి రూ.7వేలు, మూడోవ బహుమతి రూ.5వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటితో పాటు క్రీడాకారులకు బోజన వసతి కల్పించిన్నట్లు వివరించారు. విజయవాడకు చెందిన జనంలో మనం స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్ పోదిగింటి నాగరాజు ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్‌కు బహుమతులు, నగదు అందించి బోజన వసతి సౌకర్యం కల్పించడంపై స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖోఖో శిక్షకులు మహెబుబ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోండి

**ఆత్మకూరు డిసెంబర్ 6ప్రభాతవార్త:** జిల్లాలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులు వివిధ నిర్మాణ దశలలో ఉన్న ఎస్సీ ఎస్టీ బిసి లబ్దిదారులకు కూటమి ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం క్రింద లబ్ధిదారుల ఖాతాలో నగదు అమోంట్ జమ చేయడం జరుగుతుందని జిల్లా గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ హరిగోపాల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, ఎ.ఇ ఉమా మహేశ్వర రెడ్డి లు అన్నారు శనివారం పట్టణంలోని చక్రం హోటల్ సమీపంలో ప్రభుత్వ నిర్మించిన కాలనీలో గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడారు మార్చి 2026 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు అవగాహనా కల్పించారు పి ఎం ఏ వై 2.వీ లో మంజూరు అయిన నిర్మాణములో ఉన్న



పలు గృహములను తనిఖీ చేసి వార్డు అమినీటిస్ సేక్రటరీలకు తగు సూచనలు చేశారు. వీరి వెంట ఆత్మకూరు వార్డ్ అమినిటీస్ సెక్రటరీ వర్క్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, సుబ్బలక్ష్మమ్మ పాల్గొన్నారు.

# శివదీక్ష విరమణ చేసిన ఎమ్మెల్యే బుడ్డా



**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు06, ప్రభాతవార్త:** కార్తికమాసంలో శివదీక్ష స్వీకరించిన శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్ ్య బుడ్డా రాజశేఖర్‌రెడ్డి శనివారంనాడు శ్రీశైలంలో శివదీక్ష శిభిరాల వద్ద దీక్ష విరమణ చేసారు. 41 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో శివనామ స్మరణం గావించి మండల దీక్ష విరమణ గావించారు. ఇరుము ్మడితో శ్రీశైలంకు చేరుకున్న వారికి ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు ఆలయ రాజగోపురం వద్ద అర్చకస్వాములతో కలసి సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు. ఏమ్మెల్య్ వెంట శ్రీశైలం మండలం తేదేపా ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి దీక్ష విరమణ చేసారు.

# డిసెంబర్, 13న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్



**కర్నూలు డిసెంబర్ 06 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా స్థాయిలో స్థానిక జిల్లా కోర్టు హాల్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, ఇన్సూరెన్స్ న్యాయవాదులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ కర్నూలు డిపో మేనేజర్స్, బ్యాంక్, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్, భూసేకరణ ఇతర సంబంధిత అధికారుల తో జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న మోటార్ ఆక్సిడెంట్, సివిల్ కేసులను, భూ సేకరణ కేసులు, బ్యాంక్ మరియు చిట్ ఫండ్, చెక్ బౌన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను డిసెంబర్ 13 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్స్, ఎపియస్‌ఆర్టీసి రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, డిపో మేనేజర్ సుధా రాణి , ఇన్సూరెన్స్ న్యాయ వాదులు, ఇన్సూరెన్స్ అధికారులు, బ్యాంకుల లీడ్ డివిజనల్ మేనేజర్ రామచంద్ర రావు, బ్యాంక్ మేనేజర్స్, చిట్ ఫండ్ అధికారులు పాల్గొన్నారు

# రహదారి ప్రమాదాల.. నియంత్రణే లక్ష్యం

**: కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు డిసెంబర్ 06 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. కర్నూలు పట్టణంలోని బుధవార పేట కోట్ల స్మారక భవనం వద్ద మోటార్ సైకిల్ నడిపేవారికి పై కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పత్తికొండ ఎమ్మెల్యేకు ఘన సన్మానం



**తుగ్గలి, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని రాతన గ్రామంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామరావు విగ్రహా ఆవిష్కరణకు విచ్చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ కు టిడిపి పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్రలకు ఆ గ్రామ టిడిపి నాయకులు మై రాముడు, టిడిపి పార్టీ మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మలు పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించి సత్కారించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సీతారాముడు, రవి. అంజి, జయరాముడు, అవుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.